## మరో 20 ఏండ్లు బీఆర్‌ఎస్‌దే అధికారం

- జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కుమ్మరిగూడ కాంగ్రెస్ నాయకులు

షాబాద్, నవంబర్ 23: తెలంగాణలో రానున్న 20ఏండ్ల దాకా బీఆర్‌ఎస్ పార్టే అధికారంలో ఉంటుందని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కుమ్మరిగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సునుగంటి దామోదర్‌రెడ్డి, కొత్తపల్లి సుధాకర్‌రెడ్డిలతో పాటు మరికొంతమంది నాయకులు, ఉబ్బగుంట గ్రామానికి చెందిన కొంతమంది వివిధ పార్టీల నాయకులు అవినాశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నాయకులు పెద్ద ఎత్తున గులాబీ పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు నక్క శ్రీనివాస్‌గౌడ్, శేరిగూడెం వెంకటయ్య, సర్పంచ్‌లు పోనమోని రమేశ్‌యాదవ్, నర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు అవినాశ్‌గౌడ్, కొత్తపల్లి వెంకట్‌రెడ్డి, మ్యాగూడెం హన్మంతు, సింగప్పగూడెం నర్సింహులు, బుక్క రవి, బండ నర్సింహారెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు



పోమాల్‌పల్లిలో ఎంపీపీ రవీందర్‌యాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

కేశంపేట, నవంబర్ 23 : మండలంలోని పోమాల్‌పల్లిలో ఎంపీపీ రవీందర్‌యాదవ్ సమక్షంలో బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. బీజేపీ సీనియర్ నాయకుడు బుర్రి రాజేందర్‌రెడ్డి నాయకత్వంలో నాయకులు బండ నరేందర్, రాజేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రాజు, చాకలి సత్యనారాయణ, యాదగిరి, కృష్ణయ్య, రఘుపతిరెడ్డి, వెంకటయ్య, రవితేజ, రాజశేఖర్, మంగలి యాదయ్య, కె.వెంకటేశ్, మహేశ్, మహేందర్, సురేందర్, గణేశ్, ఉదయ్, శ్రీనివాస్‌లు పార్టీలో చేరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్‌గౌడ్, సర్పంచ్ కృష్ణయ్య, నాయకులు లక్ష్మీనారాయణగౌడ్, భూపాల్‌రెడ్డి, అంజయ్యయాదవ్, కృష్ణయాదవ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పథకాలకు ఆకర్షితులై చేరికలు

చేవెళ్లటౌన్, నవంబర్ 23 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయం వద్ద దామరిగిద్ద గ్రామానికి చెందిన కాంగ్రెస్, ఇతర పార్టీల కార్యకర్తలు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మంగలి బాల్‌రాజ్, రమణారెడ్డి, శేరి పెంటారెడ్డి, రాజు,రవి, మహేందర్, శ్రీకాంత్, నర్సింహులు, ప్రకాశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830. NT-314461

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

చేవెళ్లటౌన్, నవంబర్ 23: కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి మోసపోవద్దని ఇబ్రహీంపల్లి సర్పంచ్ మంజుల అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యకు మద్దతుగా ఆ పార్టీ శ్రేణులు ఇంటింటికీ తిరిగి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటు వేసి గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



శంకర్‌పల్లి : శేరిగూడ గ్రామంలో వర్షంలోనూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్య

# కాంగ్రెస్‌ను నమ్మితే ఆగమే..

- ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, కాలె యాదయ్య
- ఆయా నియోజకవర్గాల్లో జోరుగా ప్రచారం

షాద్‌నగర్, నవంబర్ 23 : కాంగ్రెస్ మాయమాటలు, మోసపూరిత హామీలను నమ్మితే మనం ఆగమైతమని, అభివృద్ధి కుంటుపడిపోతుందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్ అన్నారు. గురువారం చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి, లచ్చంపేట, ఎల్కగూడ గ్రామాల్లో నిర్వహించిన బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారంలో మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్‌కు అప్పగిస్తే మన బతుకులు ఆగమైతవి అనే విషయాన్ని గ్రహించాలని, ఒక్కసారి కాంగ్రెస్ పాలనను గుర్తు తెచ్చుకొని ఆలోచించాలని అన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా మన షాద్‌నగర్‌లో బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమని, మరోమారు కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బంగారు స్వరూప, నాయకులు బంగారు రాములు, దామోదర్‌రెడ్డి, మచ్చ సుధాకర్, బాబురావు పాల్గొన్నారు.



షాద్‌నగర్ :తుమ్మలపల్లిలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారంలో భారీగా పాల్గొన్న ప్రజలు

### మరింత అభివృద్ధి కోసం గెలిపించాలి

శంకర్‌పల్లి, నవంబర్ 23 : ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్‌నే గెలిపించాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని శేరిగూడ, లక్ష్మారెడ్డిగూడ, రామంతాపూర్, సంకేపల్లి, అంతప్పగూడ, పర్వేద గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోరాడి తెచ్చుకున్న తెలంగాణను దొంగల చేతుల్లో పెట్టవద్దని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, జడ్పీటీసీ గోవిందమ్మ, ఏఎంసీ చైర్మన్ పాపారావు, పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, సర్పంచ్‌లు మైలారం సత్యనారాయణ, ఇందిర, అనిత, ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ అశోక్, నాయకులు గోపాల్, వాసుదేవ్‌కన్నా, ఇంద్రసేనారెడ్డి, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### రానున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే

కేశంపేట : తెలంగాణలో మూడోసారి కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయమని కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. మండలంలోని సంగెంలో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీల మాయ మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ర్యాలీలో అధికసంఖ్యలో మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, నాయకులు యెన్నం గోపాల్‌రెడ్డి, వేణుగోపాలచారి, పుట్టోనిగూడెం యాదగిరి, బల్వంతరెడ్డి, వంశీగౌడ్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

### గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం

షాబాద్ : గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. షాబాద్ మండలంలోని సర్దార్‌నగర్, కక్కులూర్, కొమరబండ, మక్తగూడ, చందనవెల్లి తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మరోసారి అంజన్నను ఆశీర్వదించండి

షాద్‌నగర్‌రూరల్ : అభివృద్ధి కోసం మరోసారి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ శ్రేణులు అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమన్నారు.

### అభివృద్ధి కావాలంటే అంజన్నే రావాలి



శంకర్‌పల్లి :గాజులగూడలో ఎమ్మెల్యే యాదయ్యతో కలిసి ప్రచారం చేస్తున్న జబర్దస్త్ టీం నటులు

కొత్తూరు : అభివృద్ధి కావాలంటే మళ్లీ అంజన్ననే గెలువాలని మల్లాపూర్ తండా సర్పంచ్ రవినాయక్ అన్నారు. కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్, కేతావత్ రవినాయక్, రమావత్ శంకర్‌నాయక్, మోహన్ నాయక్, నరేశ్, సాయికుమార్, చందు, మోహన్ పాల్గొన్నారు.

### మున్సిపాలిటీలో...

కొత్తూరు మున్సిపాలిటీలోని తిమ్మాపూర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కొస్గి యాదయ్య, నాగరాజు, బాస్కర్‌గౌడ్, పెద్దపురం శ్రీనివాస్, చంద్రయ్య పాల్గొన్నారు.

**నందిగామ** : మండలంలో బీఆర్‌ఎస్ ప్రచారం జోరందుకుంది. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను గెలిపించాలని కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతున్నారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్‌ఎస్ ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తున్నది.



కేశంపేట : సంగెంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మహిళలు, నాయకులు, కార్యకర్తలు